ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 26.12.24 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో వివిధ రంగాల్లో అసాధారణ విజయాలు సాధించిన 17 మంది పిల్లలకు 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ ' అవార్డులను ప్రధానం చేస్తారు.

2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు స్వామిత్వ పథకం కింద 58 లక్షలకు పైగా స్థిరాస్తి కార్డులను పంపిణీ చేయనున్నారు.

3. తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన ప్రతినిధులు ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమవుతారు.

4. మెల్‌బోర్న్ వేదికగా భారత్ , ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో మొదట టాస్ గెలిచిన ఆతిథ్య జట్టు ఆస్ట్రేలియా బ్యాటింగ్ ఎంచుకుంది.

**PRESIDENT - BAL PURASKAR**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో ఏడు కేటగిరీల్లో అసాధారణ విజయాలు సాధించిన 14 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 17 మంది పిల్లలకు 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ ' ప్రదానం చేస్తారు. కళ, సంస్కృతి, శౌర్యం, ఆవిష్కరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక సేవ, క్రీడలు, పర్యావరణంలో సాధించిన విజయాల కోసం ప్రభుత్వం బాల పురస్కారాన్ని అందజేస్తుంది. ప్రతి అవార్డు గ్రహీత పతకం, సర్టిఫికేట్, సైటేషన్ బుక్‌లెట్ అందుకుంటారు.

NSD

## PM - SVAMITVA

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు స్వామిత్వ పథకం కింద 58 లక్షలకు పైగా స్థిరాస్తి కార్డులను పంపిణీ చేయనున్నారు. అనంతరం ప్రధానమంత్రి పథకం లబ్ధిదారులతో సంభాషించనున్నారు. ఈ పథకం కింద , గ్రామీణ ప్రాంతాలు లేదా జనావాస ప్రాంతాల్లోని ప్రతి ఆస్తి యజమానికి హక్కుల రికార్డు అందజేయబడుతుంది. స్వామిత్వ పథకం భూయజమానులకు యాజమాన్యం రుజువును ఇస్తుందని పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ తెలిపింది , ఇది వారి ఆస్తులను తనఖా పెట్టటం ద్వారా రుణాలు పొందేందుకు ఉపయోగపడుతుంది. ఇది ఆస్తి సంబంధిత వివాదాలను తగ్గించడంలో , సమగ్ర గ్రామ-స్థాయి ప్రణాళికను మెరుగుపరచడంలోనూ.... ఆస్తి పన్ను వసూళ్లను పెంచడంలో కూడా సహాయపడుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పలువురు కేంద్ర మంత్రులు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్‌లో పాల్గొంటారు. పంచాయతీ రాజ్ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ ఢిల్లీలో ఈ పథకం గురించి మాట్లాడుతూ..... డ్రోన్ తనిఖీ ద్వారా సుమారు 3 లక్షల 17 వేల గ్రామాలను సర్వే చేశామని , 1 లక్ష 37 వేల కోట్ల చదరపు మీటర్ల నివాస భూమిని మ్యాప్ చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు దాదాపు 2 కోట్ల ఆస్థుల కార్డులను రూపొందించామని, ఈ పథకాన్ని చేపట్టటంలో ఇది ఒక ప్రధాన మైలురాయిగా నిలిచిందని ఆయన తెలిపారు.

NSD

## SHAH - CRPF

దేశంలో అంతర్గత శాంతిని నెలకొల్పడంలో సీఆర్పీఎఫ్ కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కేంద్ర రిజర్వ్ పోలీస్ బలగాల కార్యాచరణ, పరిపాలనా సామర్థ్యంపై అమిత్ షా నిన్న న్యూఢిల్లీలో సమగ్ర సమీక్ష నిర్వహించారు. నక్సలిజాన్ని అరికట్టడంలో, ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూ కాశ్మీర్‌లో శాంతి, సుస్థిరతను పునరుద్ధరించడంలో కేంద్ర సాయుధ పారామిలటరీ దళం ప్రశంసనీయమైన కృషి చేసిందని మంత్రి అన్నారు. సమావేశంలో కారుణ్య నియామకాలతో సహా అమరవీరులైన జవాన్ల కుటుంబాల కోసం

అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను హోం మంత్రికి సీఆర్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ అనిష్ దయాళ్ సింగ్ వివరించారు.

**NSD**

**EVE NDA LEADER – MEETING**

న్యూ ఢిల్లీలోని కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో నిన్న ఎన్డీయే ప్రముఖుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ తదితరులు పాల్గొన్నారు. కూటమి భాగస్వాముల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడమే ఈ సమావేశం లక్ష్యం.

**NSD**

**ఉప రాష్ట్రపతి**

తెలంగాణలోని మెదక్ జిల్లాలో 655 మంది రైతులు సేంద్రియ సేద్యం చేపట్టి దేశంలోనే చరిత్ర సృష్టించారని భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ అన్నారు. ఈ గ్రామం చిన్నది కాదని, దేశానికే మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ గ్రామ రైతులు సేంద్రియ సాగులో తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి, మార్పు సాధించిందని ప్రశంసించారు. ఈ గ్రామ సేంద్రియ సాగు రైతులందరూ మూడు రోజుల పాటు ఢిల్లీలో తన స్వగృహానికి అతిధులుగా రావాలని కోరారు. తనకు ఈ 655 మంది సేంద్రియ రైతులు, తునికి గ్రామ రైతులు ప్రత్యేక అతిధులని, వారికి మూడు రోజుల పాటు ఢిల్లీలో అతిధ్యం ఇస్తున్నానన్నారు. త్వరలో జపాన్, జర్మనీ దేశాలను వెనక్కు నెట్టి ప్రపంచంలో మూడవ ఆర్థిక వ్యవస్థగా భారతదేశం ఆవిర్భవించబోతుందన్నారు. గాందీ జీ స్వదేశి నినాధ స్పూర్తితో వోకల్ ఫర్ లోకల్ కు ప్రధానమంత్రి మోదీ పిలుపునిచ్చారన్నారు.

**PTC**

**TELANGANA CM TOLLYWOOD**

అల్లు అర్జున్ 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్‌లో తొక్కిసలాట జరిగిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వంతో తెలుగు చిత్ర పరిశ్రమ ప్రతినిధులు ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవనున్నారు. సినీ నటులు చిరంజీవి, వెంకటేష్, నిర్మాత అల్లు అరవింద్ కూడా ఈ ప్రతినిధి బృందంలో ఉన్నారు. ఈరోజు ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రిని కలుస్తామని తెలంగాణ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు ధృవీకరించారు. తాము ముఖ్యమంత్రితో అపాయింట్‌మెంట్ కోరామని, ధృవీకరణ లభించిందని ఆయన చెప్పారు. థియేటర్ తొక్కిసలాటలో గాయపడిన చిన్నారి శ్రీతేజ్‌ను పరామర్శించిన అనంతరం కిమ్స్ ఆసుపత్రిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. సినిమా డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తరపున ముఖ్యమంత్రితో సమావేశం నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సినీ పరిశ్రమకు సంబంధించిన అంశాలపై చర్చిస్తామని దిల్ రాజు తెలిపారు. శ్రీ తేజ్ త్వరగా కోలుకోవడం పట్ల తాము సంతోషంగా ఉన్నామని చెప్పారు. తొక్కిసలాటలో మరణించిన రేవతి కుటుంబానికి అల్లు అర్జున్, మైత్రీ మూవీస్, దర్శకుడు సుకుమార్ రూ.2 కోట్లు ఇచ్చారని తెలిపారు.

NSD

## MP CM-VEER BAL DIWAS

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఢిల్లీలో జరిగే వీర్ బాల్ దివస్‌లో పాల్గొంటారు. గురుగోవింద్ సింగ్ కుమారులు సాహిబ్జాదేస్ ధైర్యానికి, న్యాయం కోసం వారి తపనకు నివాళులు అర్పించేందుకు డిసెంబర్ 26న వీర్ బాల్ దివస్‌గా నిర్వహిస్తున్నారు.

NSD

## JITENDRA SINGH - PANCHAYAT

క్షేత్ర స్థాయి పాలనను బలోపేతం చేసేందుకు సుపరిపాలన దినోత్సవం సందర్భంగా వికసిత్ పంచాయత్ కర్మయోగి కార్యక్రమాన్ని సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ నిన్న ప్రారంభించారు. సమర్ధవంతమైన పాలనకు అవసరమైన సాధనాలు,

జ్ఞానంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు, అధికారులను సన్నద్ధం చేయడం ద్వారా పంచాయతీ రాజ్ సంస్థల సామర్థ్యాన్ని పెంచడం ఈ చొరవ లక్ష్యం. ఈ సందర్భంగా డాక్టర్ సింగ్ మాట్లాడుతూ... దీర్ఘకాలిక, అర్థవంతమైన మార్పును తీసుకురావడానికి క్షేత్ర స్థాయి నుండి పాలనా సంస్కరణలు ప్రారంభం కావాలని అన్నారు. వికసిత్ పంచాయత్ కర్మయోగి చొరవ, వినూత్న సాధనాలు, సామర్థ్యాన్ని పెంపొందించే చట్రాల ద్వారా పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తుందని ఆయన అన్నారు.

**NSD**

## NT. KAZAKHSTAN PLANE CRASH

కజకిస్థాన్‌లో నిన్న జరిగిన విమాన ప్రమాదంలో 38 మంది మరణించగా, మరో 30 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. విమానంలో 67 మంది ప్రయాణీకులు ఉన్నట్లు తెలుస్తోంది. అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్ కు చెందిన J2-8243 విమానం కజఖ్‌లోని అక్టౌ నగరానికి సమీపంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయడానికి ప్రయత్నించినప్పుడు మంటలు చెలరేగాయి. విమానం రష్యాలోని గ్రోజ్నీకి వెళ్తుండగా పొగమంచు కారణంగా దారి మళ్లించిందని ఎయిర్‌లైన్స్ వార్తా సంస్థ తెలిపింది. విమానం కూలిపోవడానికి ముందు పక్షుల గుంపుతో ఢీకొన్న ట్లు రష్యా కు చెందిన వార్తా సంస్థలు తెలిపాయి. కాగా, విమానంలో 62 మంది ప్రయాణికులు , 5 మంది సిబ్బంది ఉన్నారని ఎయిర్‌లైన్ తెలిపింది.

NSD

## REV. CRICKET-IND-AUS

మెల్‌బోర్న్ వేదికగా భారత్ , ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో మొదట టాస్ గెలిచిన ఆతిథ్య జట్టు ఆస్ట్రేలియా బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టులో కీలక మార్పు చోటు చేసుకుంది. శుభ్‌మన్ గిల్‌ను తప్పించి , అతని స్థానంలో వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకుంది. అలాగే కెప్టెన్ రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్‌తో కలిసి ఓపెనింగ్ చేస్తారు. అటు ఆస్ట్రేలియా జట్టు లో రెండు మార్పులతో బరిలోకి దిగింది. గాయపడిన జోష్ హేజిల్‌వుడ్

స్థానంలో స్కాట్ బోలాండ్ చోటు దక్కించుకో గా, ఓపెనర్ నాథన్ మెక్‌స్వీనీ జట్టు నుంచి తప్పించి, అతని స్థానంలో 19 ఏళ్ల యువ ఆటగాడు సామ్ కొన్‌స్టాస్‌కు చోటు కల్పించింది.

NSD

**SHUKLA MP-I 26.12.2024**

**PRESIDENT - BAL PURASKAR**

President Droupadi Murmu will confer the 'Pradhan Mantri Rashtriya Bal Puraskar' on 17 children for exceptional achievements in seven categories in New Delhi today. Children hail from 14 States and UTs. Government confers the Bal Puraskar to children for achievements in Art and Culture, Bravery, Innovation, Science and Technology, Social Service, Sports, and Environment. Each awardee will receive a medal, certificate and citation booklet.

**CB/Suparna/0433**

**SHUKLA MP-I 26.12.2024**

**PM - SVAMITVA**

Prime Minister Narendra Modi will distribute over 58 lakh property cards under the SVAMITVA scheme tomorrow. Mr Modi will also interact with beneficiaries of the scheme during the event. Under the scheme, a record of rights will be handed over to every property owner in the Village Abadi or inhabited areas. The Ministry of Panchayati Raj said that the SVAMITVA scheme will give the landowners a proof of ownership which can be used to acquire credit by enabling monetization of their properties. It will also help in reducing property related disputes, improve comprehensive village-level planning and boost collection of property tax. Various Union Ministers and Chief Ministers will also join the pan-India event on-line from different parts of the country.

Talking to media in New Delhi, Panchayati Raj Secretary Vivek Bhardwaj highlighted that around 3 lakh 17 thousand villages have been surveyed through drone inspection under the scheme and over 1 lakh 37 thousand crore square meter residential land has been mapped. He added that around 2 crore property cards have been created so far, marking a major milestone in the adoption of the scheme.

**CB/ADARSH/0447**

**SKS NP-I 25.12.2024**

**TELANGANA CM TOLLYWOOD**

In a move to repair strained ties with the Telangana government in the wake of row over stampede at a theatre during premier show of Allu Arjun's 'Pushpa 2', representatives of the Telugu film industry will meet Chief Minister A. Revanth Reddy tomorrow. Megastar Chiranjeevi, who is also uncle of Allu Arjun, Venkatesh and Allu Arjun's father and producer Allu Arvind are likely to be part of the delegation. Telangana State Film Development Corporation chairman and well-known producer Dil Raju confirmed that they will meet the Chief Minister at 10 a.m. tomorrow. He said they had sought an appointment with the Chief Minister, and they received the confirmation today. He was talking to media persons at KIMS Hospital, after visiting the child, Sri Tej, who was injured in the stampede at Sandhya Theatre in Hyderabad on December 4. He clarified that the meeting with the Chief Minister is being organised on behalf of Film Development Corporation. Dil Raju said, the meeting will discuss issues related to the film industry. When asked if they would discuss the issue related to the stampede and the decision of the government not to allow benefit shows and increase in cinema ticket rates for new releases, he said there would be clarity after the meeting. Dil Raju, who had also visited the hospital yesterday, said, they were happy over the fast recovery of Sri Tej. He said Allu Arjun, Mythri Movies and director Sukumar have given Rs 2 crore for the family of Revati who died in the stampede. Her son Sri Tej was critically injured. Dil Raju said he would make sure that the money is utilised to secure the future of the boy, his sister and their father.

**IANS/0055 HRS**

**SHUKLA :: HK MP-I 26.12.2024**

**MP CM-VEER BAL DIWAS**

In Madhya Pradesh, Chief Minister Dr. Mohan Yadav will attend the Veer Bal Diwas programme at Bharat Bhavan, Bhopal today. Veer Bal Diwas is celebrated every year in memory of the martyrdom of four Sahibzadas of Guru Govind Singh Ji. In the state level programme at Bharat Bhavan, a presentation by Kirtan Jatha and a film based on the sacrifice of Sahibzadas will be screened. Various activities focused on 'Veer Bal Diwas' will be organised at each district headquarters of the state.

**SANJEEV SHARMA/BHOPAL/MAIL/0605**

**SANT EP-I 25.12.2024**

**EVE NDA LEADER - MEETING**

**The meeting of NDA leaders was held today at the residence of Union Minister and BJP National President J P Nadda in New Delhi.** Andhra Pradesh Chief Minister N Chandrababu Naidu, Union Home Minister Amit Shah, Civil Aviation Minister Ram Mohan Naidu Kinjarapu, Heavy Industries Minister H.D.Kumaraswamy, Panchayati Raj Minister Rajiv Ranjan Singh and Minister of State for Health Anupriya Patel among others **were** present in the meeting. The objective of the meeting **was** to strengthen coordination among alliance partners.

**<><>DIPENDRA/1701 hrs**

**SANT EP-I 25.12.2024**

**JITENDRA SINGH - PANCHAYAT**

Minister of State for Personnel, Public Grievances and Pensions, Dr. Jitendra Singh today launched the Viksit Panchayat Karmayogi initiative on Good Governance Day to strengthen grassroots governance. The initiative aims to enhance the capacity and competence of Panchayati Raj Institutions by equipping elected representatives and officials with the tools and knowledge required for effective governance. Speaking on the occasion, Dr. Singh emphasized that governance reforms must begin at the grassroots to bring about long-lasting and meaningful change. He said, the Viksit Panchayat Karmayogi initiative focuses on strengthening Panchayati Raj Institutions through innovative tools and capacity-building frameworks.

**<><>DIPENDRA/1719**

**SANT EP-I 25.12.2024**

**SHAH - CRPF**

Union Home Minister Amit Shah today held a comprehensive review of the operational and administrative efficiency of the Central Reserve Police Force, CRPF at its Headquarters in New Delhi. Mr. Shah said the CRPF is playing an important role in ensuring internal security and peace in the country. The Minister said that the central armed paramilitary force has done a commendable job in tackling Naxalism and restoring peace and stability in the North-Eastern states and Jammu and Kashmir. During the

meeting, Director General, CRPF, Anish Dayal Singh, apprised the Home Minister of various welfare schemes being implemented for the families of martyred jawans of the force, including compassionate appointments in CRPF.

**<><>DIPENDRA/1735**

**SKS NP-II 25.12.2024**

**REV. NT. KAZAKHSTAN PLANE CRASH**

**In Kazakhstan, several people are feared dead after a passenger plane crashed today with about 70 people on board.** Authorities in Azerbaijan, where the flight originated, say there were at least **30** survivors. Azerbaijan Airlines flight J2-8243 caught fire as it attempted to make an emergency landing near the Kazakh city of Aktau. The plane was en route to Grozny in Russia but it was diverted due to fog, the airline told the BBC. Footage shows the aircraft heading towards the ground at high speed with its landing gear down, before bursting into flames as it landed. Reports from Russian media say the aircraft collided with a flock of birds before crashing, but this has not yet been confirmed.

The airline said 62 passengers and 5 crew members were on board but other reports put the total at 72. The reported number of survivors ranges from 28 to 32. Those on board were mostly Azerbaijani nationals, but there were also some passengers from Russia, Kazakhstan, and Kyrgyzstan. Both Azerbaijan and Kazakhstan have launched investigations into the accident**.**

**Meanwhile, Azerbaijan has declared tomorrow a national day of mourning for the victims of the tragic crash.**
**Azerbaijani President Ilham Aliyev signed an official order to observe the day of mourning in response to the tragedy today. Aliyev, who was in Russia's airspace en route to St. Petersburg for a summit at the time, ordered his flight to return upon learning of the accident.**

**<>CB/IANS/2207 HRS**

**SHUKLA MP-II 26.12.2024**

**REV. CRICKET-IND-AUS**

Australia were ______________for ____________against India in the fourth Test of the Border-Gavaskar Trophy at Melbourne, a shortwhile ago. Earlier, Australia won the toss and decided to bat first. Both the teams have won one match each in the five-match series. Team India has had a

solid record in recent Boxing Day Tests, with the Rohit Sharma-led side winning two of the last three encounters, while one ended in a draw. Speaking at the toss, India skipper Rohit Sharma confirmed that Shubman Gill will be missing the Boxing Day Test and Washington Sundar has made his way into the playing eleven. The skipper added that he will bat at the top order.

**NET/0535**